# పండంటి సంసారం పైన పడితే

"అమ్మాయీ!- వనజా! ... ఏం చేస్తున్నావమ్మా?"

"చదువుకుంటున్నా.. ఎందుకమ్మా?"

"ఒక్కమాటు ఇలారమ్మ తల్లీ.. కొంచెం బియ్యం వడేసేబుట్ట యివతల పెట్టుదూ... దానిమీద ఏదో బట్టవుంది... నేనే తీసుకుందును"

"తమ్ముణ్ణి యివ్వమనవే . మల్లా లేచి రావాలి ..ఓరేయ్! చిట్టీ ..చిట్టీ... చిట్టీ..."

"వాడు లేడమ్మా.. ఉన్నా తెమ్మని జూ!!...'అమ్మాయ్!' అనేటప్పటికల్లా అయ్యగారు పోజరు...(నవ్వు)...ఆమేదరి బుట్టయిలా పెట్టండి...ఈ కొత్త పని అమ్మాయ్ చేయకూడదు గామోను..."

"అమ్మాయిని కాసేపు కూడుని చదువుకో నిచ్చేటట్లు లేవు...నువ్వు-"

"అయ్యో రామా!!...నేను దాన్ని వనే చెప్పటల్లేదు బాబు.. అప్పుడే.. అడదన్నాక పనిపాటు చేసుకోవం డా వుంటారేమో...నాకు తెలియదు..."

"కాదని ఎవరంటారే...నువ్వు మాత్రం ఇప్పుడిప్పుడు చేస్తున్నావ్... అమ్మాయి కూడా నీకన్నా మహోయిదిగానే చేస్తుంది. పండంటి సంసారం పైనపడితే .."

"ఎలాగో అత్తయ్యా!...మీ అన్నయితో చెప్పారా?...ఈ మాట.."

"అదేమిటే?.. మా గోపాలంతో సంప్రదించే కదుటే మా తమ్ముడిక్కి వుత్తరం వ్రాయిస్తిని"

"నాకేమో దుడుకుగా వుంద త్తయ్యా త్వరగా తిరిగిరండి ఈ సంసారం మీరు లేకపోతే ఎలాగో?.."

"అదేమిటే పిచ్చి పిల్లా... అలాగ అంటారే నీకే తెలుస్తుంది అంతా... 'పండంటి సంసారం పైన పడితే'"

* * *

## శ్రీ గోవిందరాజు రామకృష్ణారావు

వత్తెంకొట్టుకు పంపా . ఒక్కమాటు లేచిరా...ఎసరు కాగిపోయింది. తల్లి విగా...(కొంచెం విసుగు) రామరి.. "

తండ్రి ప్రవేశించి "ఏమిటే...ఊరికే రైలింజను మాదిరి కూడావుడి సాగించావు. ఏం కావాలి?. "

"ఏమి అక్కర్లేదండి అయ్యో గారా

* * *

"వనజా!.. కూర తరగటం అయ్యిందా?..."

"అయిపోవచ్చిందత్తయ్యా"

"త్వరగా తే.. రైలుదిగి వాళ్ళు వచ్చేటయిమయ్యింది.. ఇంత ఆలస్యమైతే ఎలా చెప్పు...ప్రక్కన పుస్తకం చదువుతూ కూర తరిగితే అవుతుందా వనజా?"

"లేదత్తయ్యా...ఆంధ్ర వారపత్రిక మీ అబ్బాయ్ ఎక్కడో తెచ్చారు మళ్లీ యిచ్చేస్తారట...ఒకమారు చూస్తున్నా... కూర అయిపోయిందిలెండి తరగటం"

"దానికేంగాని . పుత్రతనం చదువుకో వచ్చు.. కథలు కావ్యాలు పెట్టుకుంటే పని ఎలా అవుతుంది త్వరగా? . అయితే నేను కాశీ పోతే ఎలా?"

"అదే.. నాకు బెంగగా వుంది అత్తయ్యా.. త్వరగా రారూ?"

"ఏమో!.. యాభైఏళ్లు దాటాయి ఈ సంసారంలోనే కూరుకు పోతుంటే భక్తిముక్తి ఎలా? . మా తమ్ముడు శివకామయ్యతో పాటు యిద్దరు తలచెడ్డవాళ్లు వస్తున్నారు.. నాల్గయిదు నెలలు యాత్రలు చేసి కొంతకాలం రెండేళ్లుండాలని అనుకున్నాం...మా తమ్ముడు తిరిగి వచ్చేస్తాడు వాళ్లింటికి తర్వాత విశ్వేశ్వరుడి దయ ఎలావుందో?"

"వనజా! వంటయ్యిందా.. నున్ని పిండా?అది, నువ్వు విసురుతున్నావేం? .. పనిదాన్ని విసరమనకపోయావా?. ."

"ఆ.. ఎందుకండి బ్రహ్మాండమా ఇది . దీనికోసం దాన్ని.. అది తిరగలిమీద చెయ్యి వేస్తేనే లేదా యియ్యమంటుంది మీరు కుండుకట్టుకురండి నీళ్లు తోడుతాను."

"తొందరలేదులే ఇవ్వాళ ఆఫీసుకి సెలవేగా. చూడు బుజ్జి ఏడుస్తున్నట్టున్నాడు వాడికి పాలిచ్చి పడుకోపెట్టిరా తర్వాత భోంచేద్దాం "

"అలాగే మీరు తలకి నూనె రాసుకుని వుదండి . వస్తున్నా."

(భోజనంచేస్తూ)

"వనజా!.. ఈ అప్పడాలు నీవు వత్తినవేనా!!. మా అమ్మ వచ్చాక చూస్తే ఆశ్చర్యపోతుంది."

"ఏం అంత బాగున్నాయా?"

"ఆ ఇవన్నీ చేయటం ఎక్కడ నేర్చుకున్నావ్ వనజా? "

" నేర్చుకోవాలండీ?. అవే వస్తాయ్ .. మా నాన్న చెప్పినట్టు.. కాదు-కాదు-మా అమ్మ చెప్పినట్టు .."

(ఇద్దరూ ఒకేసారి) "పండంటి సంసారం పైన పడితే!" ★

---

(11-వ పేజీ తరువాయి)

ఓ భారతస్త్రీ చేయవలసినవని చేసింది అమ్మాయి. యిలాంటి కన్యలను శ్లాఘించక పోవడం యెంతైనా మనకు సిగ్గు. యిక వివాహాంగురించా నాకెంతమాత్రం విచారం లేదు. నా ముద్దుబిడ్డకు యెవరైనా దొరుకుతారు (అమ్మాయిని దగ్గరకు తీసుకొని ముద్దుపెట్టుకుంటాడు) రామం! అమ్మాయిని యింట్లోకి తీసుకెళ్లు

రామం : (అమ్మాయితో వెళ్తాడు) *My God.* కథ అడ్డంగా తిరిగింది.

కిరా : అవధాన్ల గారూ చూశారా! అంతా తారుమారు. కాలవిపరీయాసం! మన చేతిలో యేముంది. యేది యేటయినా మళ్ళీ ఓ సంబంధం చూడలేక నాకు చావొచ్చింది.

అవధాని : తథాస్తు—శీఘ్రంగా రావలసిందే.

కిరా : ఆ...ఆ...అలా అంటారేమిటండీ.

అవధాని : అదే — కల్యాణం అనుకున్నాను. (తెర) ★